కాశయ్య ఆశయసాధన కృషి చేయాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కాశయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల

ఖమ్మం రూరల్, నవంబర్ 3: ప్రముఖ రాజకీయ వేత్త, జడ్పీ మాజీ చైర్మన్ చేకూరి కాశయ్య ఆశయ సాధన కోసం పని చేయాలని రాష్ట్ర వ్యవసాయ,సహకార, చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని రాజీవ్ గృహకల్ప ఏరియాలోని గురుదక్షిణ ఫౌండేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కాశయ్య విగ్రహాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎస్‌వీ నారాయణరావు విగ్రహాన్ని ఎంపీ రఘురాంరెడ్డి ఆవిష్కరించారు. తొలుత ఎస్‌వీ నారాయణరావు కుమారుడు జితిన్ రచించిన పుస్తకాన్ని మంత్రి తుమ్మల, ఎంపీ రఘురాంరెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం దుగ్గినేని సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. గురుదక్షిణ ఫౌండేషన్ నిర్వాహకులు సేవలను మరింత విస్తృతం చేయాలన్నారు. గురుదక్షిణ ఫౌండేషన్ హద్దులు గుర్తించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి మంత్రి సూచించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ చావా సత్యనారాయణ, సెక్రటరీ ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మేయర్ పీ నీరజ, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పోటు ప్రసాద్, బాగం హేమంతరావు, గురుదక్షిణ ఫౌండేషన్ డైరక్టర్లు, విశ్రాంతి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి జామే మజీద్ సదర్‌కు సన్మానం

సదర్‌ను సన్మానిస్తున్న మంత్రి పొంగులేటి

సత్తుపల్లిటౌన్, నవంబర్ 3: ఇటీవల సత్తుపల్లి జామే మసీదు అధ్యక్షుడిగా ఎన్నికైన సదర్ షేక్ నాయబ్‌రసూల్‌కి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అభినందనలు తెలుపుతూ పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎంపీ రఘురాంరెడ్డి, ఇరిగేషన్ డవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబుతో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో మౌలాలి గ్రాండ్, షేక్ రఫీ, మాజీ మసీదు సదర్, యుసూఫ్ మజిద్, షఫీ, భాషవలి, అనాస్ పాల్గొన్నారు.

అన్ని రకాల వృత్తులతోనే సమాజ మనుగడ

సకలజన కార్తీక సమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్, నవంబర్ 3: అన్ని రకాల వృత్తులతోనే సమాజ మనుగడ సాధ్యమని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. సత్తుపల్లి పట్టణంలోని జలగం వెంగళ్రావు పార్క్ ఎదురుగా శ్రీప్రసన్న గణపతి చారిటబుల్ ట్రస్టు, హిందూ ధార్మిక వారి ఆధ్వర్యంలో సకల జన కార్తీక సమారాధన, సామూహిక సత్యనారాయణ వ్రతం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆశ్రమం పీఠాధిపతి బ్రహ్మశ్రీ అనగానందస్వామిజీ కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సత్తుపల్లిలో కొన్ని సంవత్సరాలుగా సకల జన సమారాధన నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ.. నిర్వాహకులకు, కమిటీ సభ్యులు, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. మట్టా దయానంద్‌విజయ్‌కుమార్, కమిటీ నిర్వాహకులు, సత్తుపల్లి పట్టణ ప్రముఖులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

పత్తిని సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలి

– నేడు ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో ధర్నా

ఖమ్మం, నవంబర్ 3 : ఎలాంటి ఆంక్షలు లేకుండా పత్తిని కనీస మద్దతు ధరకు ప్రభుత్వమే సీసీఐ సంస్థ ద్వారా కొనుగోలు చేయాలని, మార్కెట్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉదయం 9గంటలకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద నిర్వహించే ధర్నాకు రైతులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎస్) ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రైతు ఆరుగాలం కష్టపడి పంట పండించిన దాని కంటే పండిన పంటను మార్కెట్లో అమ్ముకోవడానికి అనేక రెట్లు అష్టకష్టాలు పడాల్సి వస్తుందన్నారు. అయినా మార్కెట్ మాయాజాలంలో కనీసం మద్దతు ధర దక్కుతుందనే గ్యారెంటీ లేదన్నారు. రైతు పండించిన పత్తి పంట మొత్తాన్ని ప్రభుత్వమే ఎలాంటి నిబంధనలు లేకుండా సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★ I,GUDAPATI SUNITHA (New Name) D/o GUDAPATI SUNDER RAO R/o H.No. 10-2-176, RAMATALKIES, KOTHAGUDEM have changed my name from THELLAMALLA SUNITHA (old name) to GUDAPATI SUNITHA (New Name) D/o GUDAPATI SUNDER RAO for all purposes. KMM

★ I,THELLAMALLA JOHNSON JESUDASS (New name) S/o THELLAMALLA JAYASHEKAR, R/o H.No. 10-2-176, RAMATALKIES, KOTHAGUDEM have changed my name from REVEREND THELLAMALLA JOHNSON JESUDASS (old name) to THELLAMALLA JOHNSON JESUDASS (new name) S/o THELLAMALLA JAYASHEKAR for all purposes KMM

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.
NT-338783

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అథ్లెటిక్స్ పోటీల్లో ఉమ్మడి ఖమ్మం హవా

పురుష ఓవరాల్ చాంపియన్‌షిప్ కవిత మెమోరియల్ కళాశాల

మహిళల ఓవరాల్ చాంపియన్ షిప్ సింగరేణి ఉమెన్స్ కాలేజీ కొత్తగూడెం

ఖమ్మం సిటీ, నవంబర్ 3 : ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రెండ్రోజులుగా జరిగిన కాకతీయ యూనివర్శిటీ అంతర్ జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా హవా కొనసాగింది. రెండోరోజైన ఆదివారం పురుషులు, మహిళల విభాగంలో 200 మీటర్లు, 400 మీటర్లు, 4వేల మీటర్లు, 8వందల మీటర్లు, హైజంప్, హామర్ త్రో తదితర విభాగాల్లో జరిగిన క్రీడల్లో ఓవరాల్ చాంపియన్ షిప్‌ను(పురుషుల) ఖమ్మం కవిత మెమోరియల్ కాలేజీ, ఇంజినీరింగ్ ఉమెన్స్ కళాశాల కైవసం చేసుకున్నాయి. అనంతరం జరిగిన వేడుకలో విజేతలకు కాకతీయ యూనివర్శిటీ క్రీడా విభాగం సెక్రటరీ ప్రొఫెసర్ వై వెంకయ్య, ఖమ్మం జిల్లా యువజన, క్రీడల అధికారి సునీల్‌రెడ్డి, ఖమ్మం ప్రభుత్వ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ యూనివర్శిటీ పరిధిలోని అంతర్ జిల్లా అథ్లెటిక్స్ పోటీలను ఖమ్మంలో నిర్వహించినందుకు సంతోషంగా ఉందన్నారు. స్థానిక యంత్రాంగం క్రీడాకారులకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా ఏర్పాటు చేసిందని కితాబునిచ్చారు. వివిధ కళాశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు చక్కటి ప్రతిభను కనబరిచి క్రీడా స్ఫూర్తిని కొనసాగించారని అభినందించారు.

విజేతలు వీరే..

200 మీటర్లు మహిళలు : 1. ఏ మైథిలి(ఎస్ఆర్‌అండ్‌బీజీఎన్ఆర్ కళాశాల ఖమ్మం), 2.పీ దివ్య(టీజీ టీడబ్ల్యూర్‌డీసీ, కొత్తగూడెం), 3.యం మనీషా(ఏఎస్‌టీఎస్‌డబ్ల్యూర్‌డీసీ, ఖమ్మం)

200 మీటర్లు పురుషులు : 1. ఏ గౌతమ్(కేఎండీసీ, ఖమ్మం), 2. యం కాశయ్య(ఎల్‌పీ వరంగల్), షేక్ లాల్‌పాషా(కేడీసీ, ఖమ్మం)

800 మీటర్లు పురుషులు : 1. ఎస్ గోపీచంద్(కేఎండీసీ ఖమ్మం), పీ ఉదయ్ చంద్(ఏబీవీ, జనగాం), బీ నరేశ్(కేయూ ఇంజనీరింగ్ కాలేజీ, వరంగల్)

హైజంప్ : 1. సీహెచ్ మహేశ్(ఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల), వీ అనీల్ కుమార్(టీటీడబ్ల్యూఆర్, మర్రిపెడ), డీ సురేంద్రకుమార్(యూసీఐఇ కేయూ వరంగల్)

హామర్ త్రో : 1.కరంమ్‌చంద్(జీడీసీ ఉట్నూర్) జీ హరినాద్(యూసీటీఇ, కేయూ హన్మకొండ) ఏ అనీల్ (కిట్స్ వరంగల్)

మరో మహత్తర పోరాటం కోసమే 'చలో వరంగల్'

ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర నేత బత్తుల సోమయ్య

వరంగల్‌కు బయలుదేరుతున్న ఉద్యమకారులు

ఖమ్మం రూరల్, నవంబర్ 3: తెలంగాణ ప్రజల కోరికలు ఏమాత్రం నెరవేరడం లేదని, అనేక త్యాగాలు, బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణను కాపాడుకునేందుకు 'చలో వరంగల్' ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తుల సోమయ్య తెలిపారు. ఆదివారం రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు జేఏసీ నాయకులు చలో వరంగల్ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. చలో వరంగల్‌కు బయలుదేరిన వారిలో నాయకులు మాదాసు శ్రీనివాస్, షేక్ అప్జల్, తీగల రాము, అంగడి బిక్షం, రామనాథం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల వర్ధంతి సభ

మాట్లాడుతున్న రామయ్య

ఖమ్మం, నవంబర్ 3 : ఖమ్మం నగరంలోని 1వ డివిజన్ కైకొండయ్య గూడం గ్రామం లో ఆదివారం సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా అమర వీరుల స్థూపం వద్ద జెండాను పార్టీ సీనియర్ నాయకుడు చింతపల్లి వెంకట నారాయణ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జీ. రామయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, లెనిన్, రమేష్, రామనాథం, లక్ష్మీనారాయణ, రవి, నాగయ్య, భరత్, శోభన్, పాషా, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

మామిళ్లగూడెం, నవంబర్ 3 : రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన ఖమ్మం జీఆర్‌పీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. జీఆర్‌పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాయంత్రం 3:25 సమయంలో ఖమ్మం నుంచి మల్లెమడుగు రైల్వేస్టేషన్ల పరిధిలోని పట్టాల పక్కన గుర్తు తెలియని వ్యక్తి(35) వ్యక్తి మృతదేహం ఉన్నట్లు సమాచారం అందుకున్నారు. డోర్నకల్ వైపు వెళ్తున్న రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందినట్లు గుర్తించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. జేబులో పల్సర్ బండి తాళంతోపాటు మృతుడి కుడిచేతికి తెల్లటి వెండి రంగు బ్రాస్‌లెట్ చైన్ ధరించి ఉన్నాడు. వెంటనే మృతదేహాన్ని అన్నం శ్రీనివాసరావు ఫౌండేషన్ సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికీ తరలించారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు ఖమ్మం రైల్వే పోలీసులను సంప్రదించాలని సెల్–9848114202, 8712698989కు ఫోన్ చేయాలని సూచించారు.

వరద బాధితులకు స్లీపింగ్ కిట్ల పంపిణీ

బాధితులకు స్లీపింగ్ కిట్‌లను పంపిణీ చేస్తున్న వాసుదేవరావు

ఖమ్మం, నవంబర్ 3 : ఖమ్మం మున్నేరు వరద బాధితులకు వీఐహెచ్‌ఈ వ్యవస్థాపకుడు, బీజేపీ సీనియర్ నాయకుడు దేవకీ వాసుదేవరావు ఆధ్వర్యంలో స్లీపింగ్ కిట్స్ పంపిణీ చేశారు. ఆదివారం నగరంలోని రామకృష్ణా విద్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సుమారు వెయ్యి మందికి స్లీపింగ్ కిట్లను(6×6 ఫ్లోర్ మ్యాట్, రెండు దిండ్లు, కవర్లు, రెండు దుప్పట్లు) పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు వనమా వేణుగోపాలరావు, వీఐహెచ్‌ఈ సెక్రటరీ చంద్రశేఖర్, జయంత్ పటేల్, కేశవ్ లాల్‌పటేల్, భద్రం, లక్ష్మీనారాయణ, భద్రం, సాయిరామ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో గొర్రె పిల్లలు మృతి

కారేపల్లి, నవంబర్ 3: కుక్కల దాడిలో గొర్రె పిల్లలు మృత్యువాత పడిన ఘటన శనివారం అర్ధరాత్రి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదవకాలనీకి చెందిన యర్నాగి సతీష్ తన ఇంటి ఆవరణలో ఉన్న దొడ్డిలో గొర్ల గుంపుపై కుక్కలు దాడీ చేయగా ఎనిమిది గొర్రె పిల్లలు మృతి చెందినట్లు బాధితుడు సతీష్ తెలిపాడు. ఇదే కాలనీలో నెల క్రితం మధుకు చెందిన గొర్లు కూడా కుక్కలు దాడీలో మృతి చెందాయి. గొర్లను పెంచుతూ జీవనం సాగిస్తున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు

ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కారేపల్లి, నవంబర్ 3: రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. మండలంలోని కారేపల్లి క్రాస్‌రోడ్‌లో విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. అనంతరం సూర్యతండాలో మాజీ సర్పంచ్ చిన్నానాయక్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మండల ప్రత్యేకాధికారి నవీన్‌బాబు, తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీడీవో సురేందర్, మండల వ్యవసాయశాఖ అధికారి బట్టు అశోక్‌కుమార్, పగడాల మంజుల, బానోత్ రామ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, తలారి చంద్రప్రకాష్, మేదరి టోనీ, సీఈవో హన్మంతరావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కాండ్ర కిరణ్‌కు ఆర్థిక సాయం

కిరణ్‌ను సన్మానిస్తున్న నాయకులు

వైరాటౌన్, నవంబర్ 3: వైరా మున్సిపాలిటీలోని బ్రాహ్మణపల్లి 7వ వార్డుకు చెందిన మత్స్యకారుడు కాండ్ర కాంతారావు కుమారుడు కిరణ్ కరీంనగర్ ప్రతిమ వైద్య ప్రైవేటు కళాశాలలో ఎంబీబీఎస్ ఫ్రీ సీటు సాధించాడు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్‌కు కిరణ్ ఆర్థిక పరిస్థితి వివరించి రూ.10 వేలు సాయం అందించారు. కార్యక్రమంలో షేక్ రహీం, పోటు మధు, షేక్ సైదులు, షేక్ కుదాన్, షేక్ బాషా, సైదాఖాన్, షేక్ సలీం, భూషణం, కాండ్ర రాము, షేక్ అక్బర్, షేక్ అజీమ్, షేక్ రహీం, కాజా, సైదులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

వైరాటౌన్, నవంబర్ 3: వైరా మండలంలో నిధి యుపిఎస్సి ఐటీ సాఫ్ట్ వేర్ ఇనిస్టిట్యూట్, మోక్షిత నిధి ఫౌండేషన్ చైర్మన్ రామోజీ ఉప్పలాచారి జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వంశీకృష్ణ భాగ్యరాజ్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉప్పలాచారి వైరా పరిసర ప్రాంత యువతకు ట్రైనింగ్ ఇస్తూ ఎంతో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ.. ఇలాంటి రక్తదాన కార్యక్రమాలు చేయడం ఎంతో హర్షనీయమని అన్నారు. లక్ష్మణ్, భాస్కర్, శరత్, సతీష్, సురేష్, బాషా, రాకేష్, నర్సింహారావు, సాయికుమార్ పాల్గొన్నారు.

అయ్యప్ప మహాపడిపూజ

ఎర్రుపాలెం, నవంబర్ 3: మండల పరిధిలోని అయ్యవారిగూడెం గ్రామంలో శనివారం రాత్రి అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమాలు కనుల పండువగా నిర్వహించారు. ముందుగా పదునెట్టంబడికి పూజలు నిర్వహించి ప్రముఖ గాయకుడు కోదాడ గజ్జెల శ్రీను (గురుస్వామి) ఆధ్వర్యంలో శరణుఘోషతో మర్మోగింది.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

బోనకల్లు, నవంబర్ 3: మండల కేంద్రంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి రైల్వే ట్రాక్ దాటుతుండగా రైలు కింద పడి తీవ్రగాయాలైన విషయం విదితమే. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఆ వ్యక్తి మృతి చెందినట్లు ఖమ్మం జీఆర్‌పీ ఎస్సై పీ.భాస్కర్‌రావు తెలిపారు. సుమారు 40 సంవత్సరాలు వయస్సు గల ఈ వ్యక్తిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చరీలో భద్రపరిచినట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ వార్డు ఆఫీసర్ మృతి

వైరాటౌన్/బోనకల్, నవంబర్ 3: రోడ్డు ప్రమాదంలో గాయపడిన శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ షేక్ సైదా ఆరోగ్య పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన షైక్ సైదా(49) గతంలో వీఆర్వోగా పని చేశాడు. గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దుపర్చడంతో సర్దుబాటులో భాగంగా వైరా మున్సిపాలిటీలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. రావినూతలలో నివాసం ఉంటూ ప్రతిరోజూ మోటార్‌సైకిల్‌పై విధులకు వెళ్లి వస్తున్నాడు. గత నెల 26వ తేదీన విధులు ముగించుకొని తిరిగి వస్తుండగా వైరా మండలం రెబ్బవరం వద్ద ఎదురుగా వస్తున్న మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టడంతో సైదాకు తీవ్రగాయాలయ్యాయి. ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సైదులు మృతి వార్త తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ వేణు, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ సీతారాములు కౌన్సిలర్లు నివాళి అర్పించారు.

జ్వరంతో యువకుడి మృతి

కూసుమంచి, నవంబర్ 3: హై ఫీవర్‌తో ఫిట్స్‌రావడంతో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని లోక్యాతండాలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వడ్డ్యి మంగ్యా(32) హైదరాబాద్‌లో ప్రైవేట్ బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. 6 నెలల కిందట వివాహమైంది. జ్వరం రావడంతో హైదరాబాద్ నుంచి ఖమ్మం వచ్చి వైద్యం చేయించుకున్నాడు. తగ్గుముఖం పట్టడంతో దీపావళి పండుగకు అత్తగాని ఇల్లు ఖమ్మం సమీపంలోని బాలంపేటకు వెళ్లాడు. మళ్లీ తీవ్ర జ్వరం రావడంతో ఖమ్మంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. తమ వల్లకాదని చెప్పడంతో మరో ఆసుపత్రికి పోయేలోపు ఫిట్స్ రావడం జ్వరం ఎక్కువ కావడంతో మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

ఘనంగా గ్రానైట్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణస్వీకారం

బాధ్యతలు స్వీకరిస్తున్న గ్రానైట్ అసోసియేన్ కార్యవర్గ సభ్యులు

మామిళ్లగూడెం, నవంబర్ 3 : ది ఖమ్మం గ్రానైట్ స్లాబ్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం ఆదివారం సంఘం జిల్లా కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఇటీవల ఎన్నికైన నూతన అధ్యక్షుడు పాటిబండ యుగేంధర్, కార్యదర్శి కమర్తపు గోపాలరావుతోపాటు మరికొందరు అక్టోబర్ 20వ తేదీన ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఆరోజు హాజరుకానివారు బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉపాధ్యక్షుడు–1 కొనకంచి శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ, జాయింట్ సెక్రటరీ–2 చావా రామ్మూర్తి, ఈసీ మెంబర్–2 మావిలేటి అనిల్‌కుమార్, ఈసీ మెంబర్–3 బానోత్ లాల్‌ప్రతాప్, ఈసీ మెంబర్–5 బొల్లారెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉన్నారు. సభ్యులతో సంఘం ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కార్యవర్గంగా ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులను గ్రానైట్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు పార నాగేశ్వరరావు, వేముల రవికుమార్ అభినందించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పాటిబండ్ల యుగేంధర్, ప్రధాన కార్యదర్శి కమర్తపు గోపాలరావు, సంఘం సభ్యులు బుగ్గవీటి శ్రీధర్, చిత్తూరి నాగేశ్వరరావు, అదాలత్ నరేంద్ర, టైల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోట్లూరి శ్రీనివాసరావు, తెడ్డు రమేష్, మల్లెల తిరపయ్య పాల్గొన్నారు.

రేషన్‌డీలర్ల సంఘం కమిటీ ఎన్నిక

అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా శ్రీనివాసరావు, ఉమారాణి

నూతనంగా ఎన్నికైన రేషన్‌డీలర్ల ఖమ్మం నగర కమిటీ సభ్యులు

రఘునాథపాలెం, నవంబర్ 3 : ఖమ్మం నగర రేషన్‌డీలర్ల సంఘం నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వాకదాని శ్రీనివాసరావు, యర్రంశెట్టి ఉమారాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఖమ్మం నగరం అల్లిపురం క్రాస్‌రోడ్డులోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఖమ్మం నగర రేషన్‌డీలర్ల సమావేశం జరిగింది. ఉపాధ్యక్షుడిగా లగిశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా గోళ్ల మురళి, మీడియా, టెక్నికల్ సెక్రటరీగా ఆర్ సాయికృష్ణ, లీగల్ కార్యదర్శిగా షేక్ లాల్‌జానీ పాషా, చంద్రశేఖర్‌రావును ఎన్నుకున్నారు. వీరితో పాటు మరో 22మందిని కార్యవర్గంలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రేషన్‌డీలర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, డీలర్ల అభ్యున్నతికై పాటుపడుతామని భరోసా కల్పించారు. నూతన కమిటీని తోటి డీలర్లు సన్మానించారు. సమావేశంలో సయ్యద్ రఫీ, షేక్ బిక్కన్, జానీమియా, ఖాజామియా, ఉస్మాన్, గాజుల భద్రయ్య, మహేశ్, సంతోశ్, సంజీవరావు, విబూది నాగేశ్వరరావు, శ్యాంబాబు, సత్తార్‌మియా, ఉదారి హరిబాబు, ఉమా, హేమలత, రమణమ్మ, ఖాసీం పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వోను కలిసిన ఉద్యోగుల సంఘం నాయకులు

డీఎంహెచ్‌వోను సన్మానిస్తున్న నాయకులు

పెనుబల్లి, నవంబర్ 3: ఖమ్మం జిల్లా డీఎంఅండ్‌హెచ్‌వోగా డాక్టర్ కళావతిబాయి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఖమ్మం జిల్లా తెలంగాణ వైద్య, ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్–1 ఐఎన్‌టీయూసీ యూనియన్ రాష్ట్ర, జిల్లా కార్యవర్గం నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా ఆమెను కలిసి సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీ.నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా సెక్రటరీ సందీప్, మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మి, కార్యవర్గ సభ్యులు టీ.వీ.రామారావు తదితరులు పాల్గొన్నారు.

క్రికెటర్ యశ్వంత్‌కు ఘన సన్మానం

యశ్వంత్‌ను సన్మానిస్తున్న యాదవసంఘం ప్రముఖులు

పెనుబల్